వెల్ నెల్ క్లినిక్‌ను వినియోగించుకోండి

ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్.రాజు

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ప్రారంభించిన వెల్ నెల్ క్లినిక్ ప్రతి సోమ, బుధవారాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుందని ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్.రాజు తెలిపారు.

ఈ క్లినిక్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆరోగ్య విద్య బోధకులు, ఇతర వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. జీవన శైలికి సంబంధించిన వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఆరోగ్య మిత్రల ఆకలి కేకలు..!

చాలీచాలని జీతంతో అవస్థలు

నెలకు రూ.15 వేలు వేతనం.. చేతికొచ్చేది రూ.13,080

పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగని జీతాలు

కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేక నిర్వేదం

రెండు జిల్లాల్లో దాదాపు 135 మంది ఆరోగ్యమిత్రలు

ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్‌ను బీమాలోకి మారిస్తే పరిస్థితిపై ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రెండు జిల్లాల్లో దాదాపు 38 లక్షల మంది జనాభా ఉన్నారు. ఏలూరు జిల్లాలో 107 ఆసుత్రుల్లో ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా ఆర్యోగ సేవలు అందుతుండగా, వీటిలో 31 ప్రయివేటు ఆసుపత్రులు ఉన్నాయి. పశ్చిమలో 73 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉండగా, 23 వరకూ ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య సేవలు అందుతున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు 135 మంది ఆరోగ్యమిత్రలు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పని చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దసంఖ్యలో వీరు ఉన్నారు. ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ అమలులో అత్యంత కీలక పాత్ర ఆర్యోగమిత్రలదే. రెండు జిల్లాల్లో ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా జరిగే శస్త్ర చికిత్సలు నెలకు దాదాపు ఎనిమిది వేల వరకూ ఉంటున్నాయి. ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా సేవలు పొందేవారంతా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. వైద్యఖర్చులు పెరిగిపోవడంతో గుండె, కిడ్నీ, కేన్సర్ వంటి అనేక పెద్ద రోగాలకు ఆరోగ్యశ్రీనే సామాన్యులకు ఆసరాగా ఉంటుంది. ఈ పథకం సక్రమంగా అమలు చేయడంలో ఆరోగ్యమిత్రల కృషి ఎంత చెప్పినా తక్కువే. రోగి ఆసుపత్రికి చేరినప్పటి నుంచి తిరిగి ఇంటికి వెళ్లే వరకూ నిరంతరం ఆరోగ్యమిత్రలు పర్యవేక్షిస్తుంటారు. దరఖాస్తు నుంచి డిశ్చార్జి వరకూ పెద్ద ప్రక్రియనే నడుస్తోంది. రోగుల ఆరోగ్యం కోసం పాటుపడే ఆరోగ్యమిత్రలకు ప్రభుత్వం ఇస్తున్న జీతం గురించి తెలిస్తే అవాక్కవ్వాల్సిందే. ఆరోగ్యమిత్రలకు నెలకు రూ.15 వేలు జీతం ఇస్తున్నారు. కటింగ్‌లు పోను చేతికందే జీతం కేవలం రూ.13,080 మాత్రమే. ఆరోగ్యమిత్రలుగా పని చేస్తున్న వారంతా డిగ్రీ, బిఫార్మసీ, ఎంఫార్మసీ, బిఎస్‌సి నర్సింగ్ వంటి ఉన్నత చదువులు చదివిన వారే. నలుగురు సభ్యులున్న ఆరోగ్యమిత్ర కుటుంబం చాలీచాలని జీతంతో ఎలా నెట్టుకురావాలో ప్రభుత్వమే చెప్పాలి. ఎప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తిస్తుందని, కనీస వేతనం అమలుతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తుందని ఆరోగ్యమిత్రలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆరోగ్యమిత్రల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదు. పెద్దపెద్ద నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో మూడు షిఫ్టులుగా కూడా ఆరోగ్యమిత్రలు పని చేస్తున్నారు. రాత్రిపూట విధులు సైతం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్ ద్వారా వేతనాలు చెల్లించే ఉద్యోగులకు కేడర్ నిర్ణయిస్తోంది. సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్ స్థాయి కేడర్ అంటూ మూడు విభాగాలుగా ఉంటుంది. ఆరోగ్యమిత్రలకు ఇప్పటి వరకూ సరైన కేడర్ కూడా నిర్ణయించని పరిస్థితి. తమకు కేడర్ నిర్ణయించి కనీస వేతనం ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆరోగ్యమిత్రలు ఎప్పటి నుంచో కోరుతున్నా పాలకులకు పట్టడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమకు న్యాయం జరగుతుందని ఆరోగ్యమిత్రలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు పట్టించుకుంటారో.. లేదో వేచిచూడాలి.

ప్రభుత్వ పథకాలు నిలుపుదల

ఆరోగ్యమిత్రలకు అరకొర జీతమిస్తూ ప్రభుత్వ పథకాలను సైతం నిలిపేసిన పరిస్థితి ఉంది. సిఎఫ్ఎంఎస్‌లో జీతాలు ఇవ్వడం ప్రారంభించినప్పటి నుంచి ఆరోగ్యమిత్ర కుటుంబాలను ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా పరిగణిస్తున్న పరిస్థితి ఉంది. దీంతో వీరి కుటుంబాల్లోని పెద్దలకు సామాజిక పెన్షన్లుగానీ, పిల్లలకు అమ్మఒడి వంటి ఏఒక్క ప్రభుత్వ పథకమూ అందకుండాపోయాయి. అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. పిల్లల చదువులు అత్యంత భారంగా మారాయి. నెలకు రూ.15 వేలు జీతంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఒక కుటుంబం బతకడం చాలా కష్టం. అలాంటిది ప్రభుత్వ పథకాలను ఆపేయడం అత్యంత దారుణమని చెప్పొచ్చు. కొత్తగా వివాహం చేసుకున్న ఆరోగ్యమిత్రలకు రేషన్‌కార్డు కూడా రాని పరిస్థితి నెలకొంది. ఆరోగ్యమిత్రలకు ప్రభుత్వ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంది.

బీమా ప్రచారంతో ఆందోళన..

ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్‌లో అందించే ఆరోగ్య సేవలను బీమా (ఇన్సూరెన్స్) పరిధిలోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అదే జరిగితే ప్రయివేటు బీమా కంపెనీల చేతుల్లోకి ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ పథకం వెళ్లే అవకాశం ఉంది. అప్పుడు ఆరోగ్యమిత్రలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంచుతారా, లేక ప్రయివేటుకు అప్పగిస్తారా అనే ఆందోళన ఆరోగ్యమిత్రలను వెంటాడుతోంది. ప్రయివేటుకు అప్పగిస్తే ఎన్నోఏళ్లుగా పని చేస్తున్న సర్వీస్ మొత్తం ఎందుకూ పనికిరాకుండా పోతుంది. అంతేకాకుండా ఉద్యోగభద్రతతోపాటు అనేక సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఆరోగ్యమిత్రలు ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేసినప్పుడు మాత్రమే రోగులకు సరైన సేవలు అందుతాయి. లేకపోతే వారి సేవలు పూర్తిగా గాడితప్పే ప్రమాదం ఏర్పడనుంది.

కొల్లేరుపై పాలకుల మాటలు నీటి మూటలే

ఐదు నుంచి మూడో కాంటూరుకు కుదించాలి

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్



సమావేశంలో మాట్లాడుతున్న మంతెన సీతారాం

కొల్లేరును ఐదో కాంటూరు నుంచి మూడో కాంటూరుకు కుదిస్తామన్న పాలకుల మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం అన్నారు. గురువారం సిపిఎం జిల్లాస్థాయి విస్తృత సమావేశం స్థానిక ఉద్దరాజు రామం భవనంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కొల్లేరు సమస్యపై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో సీతారాం మాట్లాడుతూ కొల్లేరులో 46 బెడ్ గ్రామాలు, 74 బెల్ట్ గ్రామాల్లో మూడు లక్షల మంది మత్స్యకారులు, దళితులు ఉన్నారని, 1975-76 సంవత్సరాల్లో అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం 146 సొసైటీలు ఏర్పాటు చేసి 7500 ఎకరాల్లో చేపల చెరువులు తవ్వించిందని గుర్తు చేశారు. 2006లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో ఐదో కాంటూరు లోపల ఉన్న వేలాది ఎకరాల చెరువులన్నింటినీ కొట్టేసి లక్షలాదిమంది కొల్లేరు ప్రజల జీవనాన్ని నాశనం చేశారని, దీంతో కొల్లేరు ప్రజల పరిస్థితి గట్టునపడ్డ చేపల్లా మిగిలిందని అన్నారు. దీంతో అక్కడి జనం వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొల్లేరులో రెగ్యులేటర్లు కడతామని, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ఉపాధి కల్పిస్తామని చెప్పి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేశారుగాని, ఆ నిధులను అధికారపక్ష గెద్దలు, అధికారులు దోచుకున్నారు తప్ప ఒక్కరికైనా ఉపాధి కల్పించిన పరిస్థితి లేదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ప్రస్తుత సమస్యలు పరిష్కరించడం మాని కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని, ఐదో కాంటూరు నుండి పది కిలోమీటర్ల వరకూ సున్నిత పర్యావరణ ప్రదేశం పేరుతో 26 నిబంధనలను పెట్టి కొల్లేరు మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడం దారుణమన్నారు. జిల్లాలో కొల్లేటి ప్రాంతమైన నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, ఏలూరు, పెదపాడు, మండవల్లి, కైకలూరు, పశ్చిమలోని ఆకివీడు మండలాల్లోని 89 గ్రామాలపై ఈ ప్రభావం పడనుందన్నారు. దారుణమైన 26 నిబంధనలను ప్రవేశపెట్టి కొల్లేరు చుట్టుపక్కల 89 గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజల పొట్ట కొట్టే నిర్ణయాన్ని తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో ఇటీవల జిల్లా, మండల కేంద్రాల్లో సభలు నిర్వహించి తూతూమంత్రంగా అభిప్రాయాలు సేకరించి నివేదికలు పంపించడం దారుణమన్నారు. తక్షణమే 89 గ్రామాల్లో గ్రామసభలు జరిపి ప్రజలకు వాస్తవాలు చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, ఆర్.లింగరాజు, ఎం.నాగమణి, జి.రాజు, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికల హక్కులు కాపాడటం అందరి బాధ్యత

జెసి పి.ధాత్రిరెడ్డి

ప్రజాశక్తి - ఏలూరు


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెసి ధాత్రిరెడ్డి

బాలికల హక్కులు కాపాడటం అందరి బాధ్యత అని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అన్నారు. ఈ నెల 24న జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఎపి ఫ్రో చైల్డ్ గ్రూప్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ బాలికల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలికల బంగారు భవిష్యత్తు కోసం వారి భద్రత, ఆరోగ్యం, విద్యపై అందరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేతల రమేష్‌బాబు, కోశాధికారి జాగర్లమూడి శివకృష్ణ, చైల్డ్‌రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రవిబాబు, న్యాయవాది చిక్కా భీమేశ్వరరావు, ఆపిల్ సంస్థ ప్రతినిధి ఆనం భీమరాజు, బయ్యే వెంకటరమణ పాల్గొన్నారు.

నేటి నుంచి హేలాపురి బాలోత్సవం

ఐదో పిల్లల సంబరాలకు ఏర్పాట్లు పూర్తి

నాణేలు, కరెన్సీ నోట్ల ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

బాలోత్సవంలో విద్యార్థులు

హేలాపురి బాలోత్సవం ఐదో పిల్లల సంబరాలు ఈ నెల 24, 25 తేదీల్లో ఏలూరు శివారు వట్లూరులోని సిద్దార్ధ క్వెస్ట్ విద్యాలయంలో నిర్వహించనున్నారు. గురువారం ఆ స్కూల్ ఆవరణలో ఆహ్వాన కమిటీ అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే ఈ బాలోత్సవానికి ఏలూరు నగరం, ఏలూరు రూరల్, పెదపాడు, పెదవేగి, ముసునూరు, దెందులూరు, భీమడోలు మండలాలతోపాటు ఆసక్తి గల సమీప మండలాల్లోని 165 పాఠశాలల నుంచి తొమ్మిది వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. అకడమిక్, కల్చరల్ రంగాల్లో 69 అంశాల్లో, నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎల్‌కెజి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. వచ్చిన విద్యార్థులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం, స్నాక్స్ సదుపాయం ఉచితంగా కల్పిస్తున్నామన్నారు. 26వ తేదీన సిఆర్‌రెడ్డి కళాశాల ఆడిటోరియంలో బహుమతి ప్రదానం జరుగుతుందని, అన్ని విభాగాల్లో 900 బహుమతులు ఇవ్వనున్నట్లు వివరించారు. బాలోత్సవం సందర్భంగా గురువారం ఉదయం నాణేలు, కరెన్సీ నోట్ల ఎగ్జిబిషన్, మోటివేషన్ ఛార్టు ఎగ్జిబిషన్‌ను ఎంఇఒ నరసింహమూర్తి, సిద్దార్థ విద్యా సంస్థల అధినేత కోనేరు సురేష్‌బాబు ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ 24, 25 తేదీల్లోనూ కొనసాగుతుందని తెలిపారు. మానవత నాయకులు అడుసుమిల్లి నిర్మల అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎగ్జిబిషన్ రూపశిల్పి దుగ్గిరాలకు చెందిన అలీఖాన్ మహ్మద్‌ను నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమాల్లో కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ విజిఎంఆర్.కృష్ణారావు, సెక్రటరీ దేవరకొండ వెంకటేశ్వర్లు, జివిఎల్.నరసింహారావు, కస్తూరిరావు, మేతర అజయ్‌బాబు, ఆంజనేయులు, సాయిసుధ, కల్చరల్ కోఆర్డినేటర్లు డి.హేమసుందర్, వై.అర్జునరావు, అకడమిక్ కోఆర్డినేటర్ షేక్ ముస్తఫాఆలీ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

రహదారి భద్రతా నియమాలు పాటించాలి

ఎంఎల్‌ఎలు చంటి, ప్రభాకర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎలు చంటి, ప్రభాకర్

ప్రతిఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించి తమను తాము రోడ్డు ప్రమాదాల బారి నుండి కాపాడుకోవాలని ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా నగరంలోని ఫైర్‌స్టేషన్ వద్ద వాక్తాన్ కార్యక్రమాన్ని ఏలూరు రవాణా శాఖాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎలు రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని స్థానిక ఫైర్‌స్టేషన్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నగర మేయర్ నూర్జహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ఇంటి వద్ద బయల్దేరిన తర్వాత క్షేమంగా తిరిగి ఇంటికి చేరాలంటే కచ్చితంగా రహదారి భద్రత నియమాలను పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం ద్వారా ప్రాణాపాయం నుండి కచ్చితంగా తప్పించుకోవచ్చన్నారు. ప్రతిఒక్కరూ రవాణా శాఖాధికారులు సూచించే ట్రాఫిక్ నిబంధనలను అనుసరించాలని తెలిపారు. దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ వేగంగా వాహనాలు నడపడం వల్ల మీకే కాకుండా ఎదుటి వాహనాల వారికీ ప్రమాదమేనని, వాహనాలను వీలైనంత నెమ్మదిగా నడపాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారని గణాంకాలు చెబుతున్నాయని, ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ఏలూరు ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు, ఆదిత్య కళాశాల ఎంబిఎ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ రవాణాధికారి కృష్ణారావు, వాహన తనిఖీ అధికారులు బాలెందు శేఖర్, దుర్గా, విఠల్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు జగదీష్, నరేంద్ర, ప్రజ్ఞ, నెహ్రూ, బద్దు నాయక్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు నిర్వహిస్తున్న అధికారులు

పీసా కమిటీ ఎన్నికలు ప్రశాంతం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండల వ్యాప్తంగా పీసా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొదట వాయిదా పడిన ఆరు గ్రాముల పీసా కమిటీలతో పాటు నిర్వాసిత గ్రామాలకు కలిపి పోలింగ్ జరగాల్సి ఉండగా వంకావారిగూడెం వాడపల్లి గ్రామంలో మాత్రమే ఎన్నిక జరిగింది. మిగతా గ్రామాల్లో కోరం లేక వాయిదా పడినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వంకవారిగూడెం గ్రామ ఉపాధ్యక్షుడిగా కోర్స దుర్గారావు, కార్యదర్శిగా తమ్మన్నదొర ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.శ్రీనివాస్ తెలిపారు. మిగతా గ్రామాలైన జిల్లెళ్లగూడెం, గోపాలపురం, రాచన్నగూడెం, పి.అంకంపాలెం, గంగన్నగూడెం, దిబ్బగూడెం గ్రామాలతో పాటు నిర్వాసిత గ్రామాలైన టేకూరు, శివగిరి, గాజులగొంది, కొరుటూరు గ్రామాలకు కలిపి ఎన్నిక నిర్వహించగా సరిపడ ఓటర్లు లేకపోవడంతో కోరం సరిపోక ఎన్నిక రద్దయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

పాఠశాలలో సామాజిక తనిఖీలు

చింతలపూడి :మండలంలోని యర్రగుంటపల్లి శ్రీ పొట్టి మాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఎస్ఆర్‌సి టీమ్ సభ్యులు నందిని, జిల్లా రిసోర్స్ పర్సన్లు నాగభూషణం, యు.రాజశేఖర్ గురువారం సామాజిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో అన్నింటినీ పరిశీలించారు. పాఠశాలకు మంజూరు చేసిన నిధుల వినియోగం, ఖర్చులు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరు, తాగునీరు, మరుగుదొడ్డి నిర్మాణం, రికార్డుల నిర్వహణ, విద్యార్థుల తరగతి గదుల నిర్వహణ, పరిశుభ్రత భోజనశాల, వంట చేసే విధానం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు బాబూరావు పాల్గొన్నారు.

ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి

ఏలూరు అర్బన్ :2024 ఏప్రిల్ నెలలో జరిగిన జనరల్ ఎలక్షన్స్‌లో విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందించాలని యుటిఎఫ్ నేతలు కోరారు. ఈ మేరకు యుటిఎఫ్ ఏలూరు నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోటదిబ్బలో ఉన్న మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందించారు. దీనిపై మండల రెవెన్యూ అధికారి స్పందిస్తూ ఇప్పటికే చాలామందికి డ్యూటీ సర్టిఫికెట్లు బట్వాడ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారి వివరాలు అందిస్తే వారికి కూడా డ్యూటీ సర్టిఫికెట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించినవారిలో జిల్లా కార్యదర్శి ఈడే శివశంకరరావు, యుటిఎఫ్ ఏలూరు టౌన్ అధ్యక్షురాలు షేక్ పర్వీన్, ప్రధాన కార్యదర్శి జొన్నకూటి రాజారావు, మీడియా కన్వీనర్ జిక్రియా ఉన్నారు.

నేటి నుంచి ఇసుక సరఫరా

జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ రమణ

పట్టిసీమ ఇసుక ర్యాంపులు పరిశీలన

ప్రజాశక్తి - పోలవరం

ర్యాంపును పరిశీలిస్తున్న ఆర్‌డిఒ రమణ

పట్టిసీమ డీసిల్టేషన్ ఇసుక పాయింట్ నుంచి ఈ నెల 24వ తేదీ నుంచి ఇసుక సరఫరా చేయనున్నట్లు జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ రమణ తెలిపారు. మండలంలోని పట్టిసీమ ఇసుక ర్యాంపులను ఆయన గురువారం పరిశీలించారు. పట్టిసీమ గ్రామంలో బోటు మాన్ సొసైటీ సభ్యులతో ఆర్‌డిఒ మాట్లాడి ఇసుక తరలింపు సేకరణ విషయంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఛైర్మన్ కె.వెట్రిసెల్వి ఆదేశాల మేరకు పట్టిసీమ డీసిల్టేషన్ ఇసుక పాయింట్ నుంచి ఈ నెల 24వ తేదీ నుంచి ఇసుక పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ పాయింట్ నుంచి పడవల ద్వారా ఇసుక తెచ్చుకోవడానికి ఇసుక కమిటీ ఒక టన్నుకు రూ.165 డీసిల్టేషన్ ఛార్జిగా నిర్ణయించినట్లు తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ ఛార్జీలతో జిఎస్‌టి కలుపుకుని వినియోగదారునికి ఒక టన్ను రూ.198 నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఇసుక సరఫరాకు సీసీ కెమెరాల నిఘా ఉంటుందని చెప్పారు. పడవల లభ్యత ఆధారంగా రోజుకు 400 టన్నుల వరకూ మాత్రమే ఇసుక సరఫరాకు పరిమితి విధించినట్లు తెలిపారు. ఆర్‌డిఒతో పాటు డిప్యూటీ తహాశీల్దార్ కంభంపాటి శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులో యాంత్రిక లోపం తలెత్తి హఠాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటన గురువారం రాత్రి ఏలూరు పాత బస్టాండ్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మార్నింగ్ ట్రావెల్స్‌కు చెందిన ఎపి 07 టిటి 3333 నెంబర్ గల ప్రయివేట్ ట్రావెల్ బస్సు రాజమండ్రిలో ప్రయాణికులను ఎక్కించుకుని బెంగళూరు బయలుదేరింది. బస్సు సరిగ్గా ఏలూరు పాత బస్టాండ్ చేరుకునేసరికి ఇంజన్ ఉన్న బస్సు వెనుక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బస్సులో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన బస్సు డ్రైవర్ వెంటనే బస్సును నిలుపుదల చేసి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. స్పందించిన అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని బస్సు ఇంజన్‌లో చెలరేగిన మంటలను అదుపు చేశారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రమాదానికి గురైన బస్సు

పంచాయతీ స్వాగత బోర్డుపై నా ఫ్లెక్సీలు చించేశారు

స్వాగత బోర్డుపై చింపిన సర్పంచి ఫొటో

తిమ్మయ్యపాలెం సర్పంచి ఆవేదన

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలోని తిమ్మయ్యపాలెంలో గ్రామ పంచాయతీ స్వాగత బోర్డులపై ఉన్న ఫ్లెక్సీలను ఆకతాయిలు చించేస్తున్నారని సర్పంచి సింహాద్రి శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పలుచోట్ల పంచాయతీ కార్యదర్శి స్వాగతం బోర్డులను బిగించారు. ఆ బోర్డులపై పంచాయతీ నిధులతో ప్రోటోకాల్ ప్రకారం వేయించిన ఫ్లెక్సీలను ధ్వంసం చేయడాన్ని గ్రామస్తులు ఖండిస్తున్నారు. ఎవరో కావాలని పంచాయతీ, ప్రజాధనాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పెన్షన్ల తనిఖీని పరిశీలించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి


పెన్షన్ల తనిఖీని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

మండల వ్యాప్తంగా మంచానికి పరిమితమై రూ.15 వేలు పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులను ఫిజికల్‌గా వెరిఫికేషన్ చేయడం కోసం ప్రత్యేక వైద్యాధికారులు బి.శ్రీనివాస్, యు.కీర్తిల మెడికల్ బృందం మండలంలోని మూడు పంచాయతీల్లో పది పెన్షన్లను తనిఖీ చేశారు. ఈ మేరకు పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ల పునర్విచారణ చేపట్టారు. వారి వద్ద ఉన్న ధ్రువపత్రాలను పరిశీలించారు. అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు. తాటియాకులగూడెం పంచాయతీలో జరుగుతున్న పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియను పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు పరిశీలించారు. వైద్యులు మణికంఠ, హెల్త్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, సచివాలయ, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పిచికారీలో డ్రోన్లను వినియోగించాలి

ప్రకృతి వ్యవసాయ నిపుణులు గోపాలకృష్ణ

ప్రజాశక్తి - చింతలపూడి

డ్రోన్ల సాయంతో ప్రకృతి వ్యవసాయంలో పురుగులు, తెగుళ్ల నివారణ చేపట్టవచ్చుని ప్రకృతి వ్యవసాయ నిపుణులు మరికంటి గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని రాఘవపురం, మల్లయ్యగూడెం గ్రామాల్లోని రైతులకు ప్రకృతి వ్యవసాయ విభాగం ఒక కొత్త మార్గాన్ని చూపించింది. డ్రోన్ల సహాయంతో పంటలపై కషాయాలు, ద్రావణాలను పిచికారీ చేయడం ద్వారా పురుగులు, తెగుళ్లను నియంత్రించే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ వినూత్న పద్ధతి రైతులకు గణనీయంగా ఉపయోగపడుతుందన్నారు. డ్రోన్లతో పిచికారీ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సమయం ఆదా అవుతుందని, పెద్ద ఎత్తున పంటలకు పిచికారీ చేయడానికి సమయం తక్కువగా పడుతుందని చెప్పారు. రైతులు భౌతికంగా శ్రమించాల్సిన అవసరం తగ్గుతుందన్నారు. డ్రోన్ల సాంకేతికతను ప్రకృతి వ్యవసాయంలో వినియోగించడం ద్వారా రైతుల జీవితాలు మరింత సులభతరం అవుతాయని, పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యోగాలు పొందిన ఎన్ఆర్ఐ విద్యార్థినులు

ఎన్ఆర్ఐ విద్యార్థినులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - ఏలూరు

బహుళ జాతి సంస్థ ఫాక్సన్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ చెన్నై వారు ఈనెల 20వ తేదీన గుంటూరు ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఏలూరు ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాల విద్యార్థినులు 63 మంది ఆ సంస్థలో ఉద్యోగాలు సాధించారని కళాశాలల సిఇఒ వి.తులసీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే క్రమశిక్షణతో అర్థమెటిక్, రీజనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్‌లలో ఉత్తమ శిక్షణ ఇస్తూ ఉద్యోగ ఎంపికలకు ఉపయోగపడే విధంగా వివిధ రకాల శిక్షణలు అందిస్తూ ఇంకా విద్యాభ్యాసం పూర్తి కాకుండానే ఫైనల్ ఇయర్ విద్యార్థుల మొదటి బ్యాచ్‌తోనే ఈ లక్ష్యాన్ని సాధించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఉద్యోగం పొందిన విద్యార్థినులకు సంవత్సరానికి రూ.2.5 లక్షల ప్యాకేజీతో పాటు భోజనం, వసతి, పిఎఫ్ వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాల కల్పనలో కీలకపాత్ర పోషించిన ప్రిన్సిపల్ సిహెచ్ఎన్‌వి.సత్యనారాయణ, ఎన్ఆర్ఐ విద్యాసంస్థల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వి.రాజశేఖర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

భీమడోలులో...

పశుసంవర్ధక శాఖ సేవలు పెంచాలి

పలుచోట్ల పశు ఆరోగ్య శిబిరాలు

ప్రజాశక్తి - భీమడోలు

పొలసానిపల్లి వంటి మెట్ట గ్రామాల్లో వ్యవసాయానికి అనుబంధంగా రైతులను ఆదుకుంటున్న పశుసంవర్ధక శాఖ మరింతగా తమ సేవలను అందించాల్సిన ఆవశ్యకత ఉందని గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హుసేన తెలిపారు. పశు సంవర్ధక శాఖ, జిల్లా లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ అథారిటీ సంయుక్తంగా గురువారం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. భీమడోలు సొసైటీ మాజీ అధ్యక్షులు గన్ని నాగగోపాలరావు, సర్పంచితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా భీమడోలు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఇకుర్తి సాయిరమేష్ హాజరయ్యారు. గుండుగొలను పశు వైద్యాధికారి డాక్టర్ రమ్యశ్రీ శిబిరాన్ని నిర్వహించారు. గుండుగొలను పశు వైద్యులు రమ్యశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న శిబిరంలో పశువులకు వచ్చే వివిధ రుగ్మతలకు చికిత్సలు అందించడంతో పాటు ఆరోగ్యకరంగా పశువుల పెంపకం కోసం అమలు చేయాల్సిన శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కోళ్లకు ఇబ్బందికరంగా మారిన కొక్కెర తెగులు నివారణకు వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాడి రైతులకు, ఇతర జంతువుల పెంపకం దారులకు ప్రభుత్వం తరపున ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జయరామకృష్ణ, స్థానిక ప్రముఖులు ఎం.శ్రీను, ఎం.రమేష్ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : మండలంలోని గవరవరం రైతు సేవా కేంద్రం-1లో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యాగంటి హరిబాబు, గోపిన గోపాలకృష్ణ ప్రారంభించారు. పశువులకు నట్టల నివారణ మందులు అందించారు. ఆరు ఆవులు, 19 గేదెలు, 102 దూడలకు వైద్య సేవలందించడమే కాకుండా ఏడు గర్భకోశ పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు. 300 మేకలు, గొర్రెలకు పాక్స్ వాక్సిన్ వేశారు. 398 కోళ్లకు కొక్కెర తెగులును నివారించే టీకాలు వేశారు. ఈ శిబిరంలో డాక్టర్ బిఆర్.శ్రీనివాసన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, రైతు సేవా కేంద్రంలోని పశుసంవర్ధక సహాయకులు, కార్యాలయ సహాయకులు పాల్గొని, రైతులకు, పశువులకు అవసరమైన సేవలను అందించారు.

పొలసానిపల్లిలో సూపర్ శానిటేషన్ పనులు

ప్రజాశక్తి - భీమడోలు

పర్యావరణాన్ని కాపాడటంతో పాటు పారిశుధ్య పరిరక్షణకు గ్రామపంచాయతీ చేపడుతున్న కార్యక్రమాలకు తమ సహకారం అందించాలని పొలసానిపల్లి గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హుసేన, గ్రామపంచాయతీ కార్యదర్శి జయరామకృష్ణ కోరారు. వారి ఆధ్వర్యంలో గురువారం కూరాకులపేట ఆవాస ప్రాంతంలో దోమల నివారణకు మలాథిన్ ద్రావణాన్ని పిచికారీ చేసే కార్యక్రమం, సూపర్ శానిటేషన్‌లో భాగంగా బ్లీచింగ్ చల్లటం వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు కూడా భాగస్వాములయ్యారు. అనంతరం పారిశుధ్య పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం నిరోధంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎం.శ్రీనుబాబు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హేమ్లు తండాలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండల పరిధిలోని హేమ్లు తండా గ్రామంలో తిరివీధి లక్ష్మీరామారావు సేవా ట్రస్ట్, ఎన్ఎస్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ తిరివీధి కృష్ణ తెలిపారు. విజయవాడకు ఐ, జనరల్ కేర్ ఎన్ఎస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. అత్యవసర విభాగ వైద్యులు ఎస్‌కె.నాయబ్ రసూల్, కంటి చికిత్స నిపుణులు జమ్‌రుద్ షాహిన్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్యసేవలు అవసరమైన పేదలు 9640324266 సంప్రదించవచ్చని చెప్పారు.

నూజివీడు టౌన్ : పట్టణంలోని ధర్మ అప్పారావు కళాశాలలో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భాను స్మైల్ దంత వైద్యశాల నిర్వాహకులు, ప్రముఖ దంత వైద్య నిపుణులు దేవిశెట్టి దినేష్‌బాబు మాట్లాడుతూ చిన్నారుల నుంచి పెద్దల వరకు దంత సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై వివరించారు.

నేరాలు - ఘోరాలు

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న యశ్వంత్ ఏలూరు పాత బస్టాండ్‌లో మృతి చెంది పడి ఉన్నాడు. రెండో పట్టణ ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని ఇజ్రాయిల్‌పేటకు చెందిన యశ్వంత్ (30) తండ్రి చనిపోవడంతో కారుణ్య నియామకంలో విభిన్న ప్రతిభవంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరాడు. కొంతకాలం క్రితం అతను అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలో బుధవారం తనకు ఆరోగ్యం సరిగాలేదని, ఆసుపత్రికి వెళ్లాలని ఆసుపత్రి సూపరిండెంట్‌కు చెప్పి బయటకు వచ్చాడు. రాత్రి ఇంటికి చేరకపోవడంతో ఇంట్లో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. గురువారం ఉదయం ఏలూరు పాత బస్టాండ్‌లో యశంత్ మృతి చెంది ఉన్నాడు. ఘనటా స్థలానికి చేరుకున్న రెండో పట్టణ ఎస్ఐ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఐదుగురు బైండోవర్

ముసునూరు: నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో నేరాలకు పాల్పడిన ఐదుగురిని, 129 యాక్ట్‌పై తహశీల్దార్ కార్యాలయం వారి ఎదుట గురువారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా బైండోవర్ అయిన వారు నేరాలకు పాల్పడితే రూ.లక్ష, ప్రభుత్వం వారు అందించే సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

బాధిత కుటుంబానికి మంత్రి సాయం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని 12వ వార్డులో నివసిస్తున్న టిడిపి సీనియర్ కార్యకర్త సత్యం ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి గురువారం పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సత్యం కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు.

నీటి వృధాను అరికట్టాలి

మండవల్లి : వృధాగా పోతున్న తాగునీరు సర్పంచి, కార్యదర్శి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుందని, నీటి వృధాను అరికట్టి గ్రామానికి స్వచ్ఛమైన నీరందించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు టి.అప్పారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండవల్లి ప్రధాన సెంటర్‌లో తాగునీటి సరఫరా పైపులైన్ జాయింట్ లీకై తాగునీరు వృధాగా పోతుందన్నారు. వేలాది లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు గత రెండు నెలలుగా వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. దీంతో స్టేషన్ రోడ్డుకు బిసి కాలనీకి నీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వృధాగా పోతున్న నీటి ప్రాంతం నుంచి అధికారులు ప్రయాణిస్తున్నప్పటికీ స్పందించడంలేదన్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టాలని, లేకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు.

'మానవత' ఆధ్వర్యాన పలు సేవా కార్యక్రమాలు

భీమడోలు : మండల పరిధిలో రెండు వేర్వేరు కార్యక్రమా లను గురువారం నిర్వహించినట్లు స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ ఛైర్మన్ గుళ్ల నూకరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు తెలిపారు. భీమడోలులో బుధవారం చోటు చేసుకున్న ఒక అగ్ని ప్రమాదంలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న ఒక ఒంటరి మహిళ చనిపోయారు. అనాధ అయిన మహిళ అంత్య క్రియ బాధ్యతలను మానవత శాఖ చేపట్టింది. ఈ మేరకు రూ.రెండు వేల ఆర్థిక సహాయాన్ని ఖర్చుల నిమిత్తం అందించడంతో పాటు, అంత్యక్రియల కార్యక్రమంలో సైతం భాగస్వాములయ్యారు. దీనిపై స్పందించిన ఆర్మీ ఉద్యోగి ఒకరు కార్యక్రమం కోసం రూ.వెయ్యి విరాళంగా అందించారు. ఇదేవిధంగా శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పూళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ కార్యక్రమాన్ని మానవత సభ్యులు నూకరాజు, ఉమామహేశ్వరరావు నిర్వహించారు. సంస్థ ప్రోత్సాహకం గా పదో తరగతి చదువుతున్న విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు రూ.మూడు వేల నగదు ప్రోత్సాహకాలు తోపాటు, మెమెంటో, సర్టిఫికెట్లను అందించారు. మానవత సభ్యులు జి.రమణశంకర్, జి.అప్పారావు, పి.రామకృష్ణ, లక్ష్మణరావు, వెంకటేష్ మాస్టారు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయగూడెం బస్టాండ్ ఆవరణలో ఆటో యూనియన్, మ్యాక్స్ క్యాబ్ యూని యన్, టాక్సీ స్టాండ్ వారి సమక్షంలో రహదారి భద్రత మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జంగారెడ్డిగూడెం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రంగనాయకులు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వై.సురేష్ బాబు, బుట్టాయగూడెం ఎఎస్ఐ కె.సోమరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లా డుతూ వాహనదారులందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా రోహిణి ప్రిన్సిపల్ కె.రామకృష్ణ, కెఆర్‌బి ఆటో యూనియన్ ప్రెసిడెంట్లు తీగల గోపాలకృష్ణ, జాలపర్తి నాగు, సయ్యద్ బాజీ, ఆటో డ్రైవర్, ఓనర్స్ మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE 1 ADDITIONAL DISTRICT JUDGE AT VIZIANAGARAM

M.O.P.NO.44/2024

Between:
Ruknana Satyam ......Petitioner
And:
Durgasu Siva @ Durgase Shiva and Others ......Respondents
To
The Respondent
Durgasu Siva @ Durgase Shiva, S/o late Ramu, Hindu, aged about 40 years, driver cum owner of Van bearing No.AP 05 V 7455, residing at Door No.9-2-150, Sivalayam Street, Tadepalligudem Village and Mandal, West Godavari District.

Take notice that the above petition filed by the petitioner under section 166 of M.V.Act for grant of compensation and the said case is stands posted **10-02-2025 at 10:30 A.M** before the above Court for your appearance, failing which the matter will be decide in your absence.

G.V.Naidu
Advocate for the Petitioner
Therlam Village & Mandal,
Vizianagaram Dist

పలుచోట్ల నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

గొప్ప విజన్ ఉన్న నాయకులు నారా లోకేష్ అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నూజివీడులో నారా లోకేష్ 41వ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుమారు పది వేల మంది నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువతతో భారీ ర్యాలీ నిర్వహించారు.

టి.నరసాపురంలో....

టి.నరసాపురం : టి.నరసాపురంలోని చిన్నగుర్వాయిగూడెం ఎలిమెంటరీ పాఠశాలల్లో విద్యార్థులకు జెడ్‌పిటిసి మాజీ సభ్యులు, టిడిపి నాయకులు నల్లూరి వెంకట చలపతిరావు చేతులమీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. స్థానిక జెడ్‌పి హైస్కూల్లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు కష్టపడి చదవాలని, పరీక్షల్లో మండల స్థాయిలో మొదటిస్థానంలో నిలిచిన వారికి రూ.20వేలు, రెండోస్థానంలో నిలిచిన వారికి రూ.10వేలు పవన్ కుమార్ ద్వారా అందిస్తామన్నారు. జిల్లాలో 850 మంది విద్యార్థులు చదువుకునేందుకు సహకారం అందిస్తున్నామని, పది వేల మందికి ఉచిత విద్య అందించాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నమనేని మధు, పవన్ కుమార్, కొండపల్లి రవి, దావులూరి కృష్ణ పాల్గొన్నారు. మండలంలోని తిరుమలదేవిపేటలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుక నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల గ్రామంలో వి కన్వెన్షన్‌లో మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి సహాయ సహకారాలతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 800 మంది వివిధ టెస్టులు చేయించుకున్నారు. ముఖ్యఅతిథిగా గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు హాజరై ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. మెడికల్ క్యాంపును సందర్శించి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్‌ను కూటమి నాయకుల మధ్య కట్ చేశారు. మెడికల్ క్యాంపు నిర్వహణకు సహకారం అందించిన యువ టిడిపి నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్‌ను అభినందించారు. వైద్య శిబిరానికి వచ్చినవారికి భోజనాలు, టిఫిన్లు ఏర్పాటు చేశారు.

ఏలూరు సిటీ : దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి సహా దెందులూరు టిడిపి నాయకులతో కలిసి భారీ పూలమాలను వేసి నివాళులర్పించారు. ఏలూరులోని సర్వజన ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందించారు. ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల హోమ్‌లో దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ఆధ్వర్యంలో విద్యార్థులు, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆహార పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విభిన్న ప్రతిభావంతులు కేటగిరీకి చెందిన విద్యార్థులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు.

భీమడోలు : భీమడోలులోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

వేలేరుపాడు రూరల్ : స్థానిక పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షులు అమరవరపు అశోక్ కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

చింతలపూడి : స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద కూటమి నాయకులతో కలిసి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ కేక్ కట్ చేశారు.

బుట్టాయగూడెం : టిడిపి పోలవరం నియోజకవర్గ నాయకులు కొవ్వాసి జగదీశ్వరి ఆధ్వర్యంలో సిహెచ్‌సిలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందించారు. ఈ కార్యక్రమం టిడిపి రాష్ట్ర ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షులు భూక్యా విజయకుమార్, ఎస్‌టి సెల్ అధికార ప్రతినిధి బొరగం బొజ్జిదొర పాల్గొన్నారు.

ముదినేపల్లి : ముదినేపల్లిలోని ఎన్‌డిఎ కార్యాలయం వద్ద పార్టీ మండలాధ్యక్షుడు సిహెచ్.శోభనాద్రి చౌదరి ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కైకలూరు ఎంఎల్‌ఎ కామినేని శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. అనంతరం కొడాలి వినోద్ కార్యాలయంలో ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినోద్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో వందమంది రక్తదానం చేశారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో రెండు వేల మంది పాల్గొన్నారు.

కలిదిండి : మట్టగుంటలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

ముసునూరు : మండలంలోని 16 గ్రామ


ద్వారకాతిరుమలలో..

పంచాయతీల్లో కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు దేవినేని డలరామ్, రాపర్ల ప్రతాప్, రాపర్ల బాలకృష్ణ, గద్దల మోహనరావు, సూర్యదేవర శ్రీనివాసరావు, కండెపు రామగిరిరావు, సురేంద్ర పాల్గొన్నారు

చింతలపూడిలో....

పాస్‌పోర్టు పోయినది
CHELLABOINA DURGA PRASAD అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.08-05-2017న R0732794 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసారు. సదరు పాస్ పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.10-01-2025న నరసాపురం పట్టణంలోని మెయిన్‌రోడ్డుకు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.
CHELLABOINA DURGA PRASAD
S/o. Chellaboina Chandrasekhar
D.No. 16-1-83, Merakagudem, Rustumbada
Narasapuram -534275, W.G.Dt., A.P.

సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

దేశ ప్రజల గుండెల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్థాయిగా నిలిచిపోయారని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి అన్నారు. పవర్‌పేటలోని బోసు శిబిరం వద్ద గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్‌ఎ బడేటి చంటి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌టిసి విజయవాడ జోన్-2 ఛైర్మన్ రెడ్డిఅప్పలనాయుడు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముసునూరు: మండలంలోని రమణక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చంద్రబోస్ జీవిత చరిత్రపై వక్తృత్వ పోటీ నిర్వహించారు. తొలుత పాఠశాల ఆవరణలోని సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చాట్రాయి : మండలంలోని తుమ్మగూడెం ఎంపిపిఎస్ ఉర్దూ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్లపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.బక్కయ్య మాట్లాడారు.

చింతలపూడి : మండలంలోని జిబిజి రోడ్డులో నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని విశ్వనాథునిపాలెంలో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న యిండూరు వెంకటేశ్వరరావు (52) గురువారం మృతి చెందారు. నెలరోజుల వ్యవధిలో వెంకటేశ్వరరావు భార్య, తల్లి మృతి చెందారు. వెంకటేశ్వరరావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైద్య విద్యార్థిని, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని తన తండ్రికి చెప్పగా డాక్టర్ మనోజ్ వెంకటేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం వెంకటేశ్వరరావు అంతిమయాత్రలో పాల్గొన్న డాక్టర్ మనోజ్ పాడె మోశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 33/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
మిద్దే సాయిలక్ష్మి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మిద్దే సాయిలక్ష్మి, W/o. గోపాలరావు, డోర్ నెం. 7-15, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 151/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
తోలేటి ప్రసాదరావు అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తోలేటి ప్రసాదరావు, S/o. నర్సింహరావు, డోర్ నెం. 5-7/3, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 83/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేముల సావిత్రి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల సావిత్రి, W/o. లక్ష్మణరావు, డోర్ నెం. 4-115, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల లక్షణ, S/o. మోహనరావు, డోర్ నెం. 4-115, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 233/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
మెట్ల జయలక్ష్మి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మెట్ల జయలక్ష్మి, W/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-65, 4వ బ్లాకు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అజయ్‌కుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 307/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కట్టా వెంకటలక్ష్మి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కట్టా వెంకటలక్ష్మి, W/o. వెంకటరావు, డోర్ నెం. 4-112, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అర్జునకుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 351/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కట్టా రంగారావు అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కట్టా రంగారావు, S/o. కృష్ణమూర్తి, డోర్ నెం. 3-75, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. మోహనరావు, డోర్ నెం. 4-120, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 147/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వెలగన శివ శంకర్ అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వెలగన శివ శంకర్, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 5-7/1, 4వ బ్లాకు, కొంతేరు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వెంకటసత్య గాంధీ, S/o. మోహనరావు, డోర్ నెం. 4-118, 4వ బ్లాకు, కొంతేరు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514